

భీమవరం ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 33.0 కనిష్ఠం : 27.0
తణుకు : 33.0 - 27.0

దూరవిద్య పరీక్షల్లో అక్రమాలెన్నో..7లో



గ్రామ పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులు

రూ.23.45 కోట్లు

- ముందస్తు సమాచారం లేకుండానే విడుదల చేసిన ప్రభుత్వం
- రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాలకు ఉపాధి నిధులు రూ.70 కోట్లు
- నేడు 409 గ్రామాల్లో సభల ద్వారా పనుల ఎంపిక
- ఐదేళ్ల వైసీపీ పాలన కష్టాలకు చెక్ చెప్పిన కూటమి ప్రభుత్వం

ఓ వైపు ఆర్థిక సంఘం నిధులు విడుదల.. మరోవైపు జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు కేటాయింపుతో పల్లెల దశ దిశ మారనుంది. గడిచిన ఐదేళ్లుగా సమస్యలతో కొట్టుమిట్టాడిన గ్రామాలకు కూటమి ప్రభుత్వం నిధులను విడుదల చేస్తోంది. అభివృద్ధి పనులకు చర్యలు చేపట్టింది. తాజాగా ఆర్థిక సంఘం నిధులను విడుదల చేసింది.

(భీమవరం-ఆంధ్రజ్యోతి)

కేంద్ర ప్రభుత్వానికి మ్యాచింగ్ గ్రాంట్ సమకూర్చడంతో ఈ నిధుల విడుదలకు మార్గం ఏర్ప డింది. జిల్లాలో దాదాపు రూ.23.45 కోట్ల మేర నిధులను పంచాయతీ ఖాతాల్లో జమ చేశారు. గతంలో మాదిరి ఆంక్షలు లేవు. నిధుల దారి మళ్లింపు లేదు. షరతులు లేవు. పంచాయతీలకు ముందస్తు సమాచారం లేకుండానే బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. వైసీపీ హయాంలో సమాచారం ఇచ్చిన తర్వాత నిధుల కోసం ఎదురు చూడాల్సి వచ్చేది. కనీస గౌరవం లభించలేదు. వైసీపీ గ్రామ ప్రజాప్రతినిధులే పెదవి విరిచే దుస్థితి ఏర్పడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కసారిగా పంచాయతీలకు కళ వచ్చింది.

ఉపాధి నిధులు రూ.70 కోట్లు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పెండింగ్‌లో వున్న నిధులతో పనులు చేపడుతున్నారు. జిల్లాలోని నియోజకవర్గాలకు సగటున ఆరు కోట్ల మేర నిధులు కేటాయించారు. వైసీపీ హయాంలో అవి పెండింగ్‌లో పడ్డాయి. తాజాగా నిధులకు మోక్షం లభించడంతో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. రహదారులు, డ్రెయిన్‌లు ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు జిల్లాలోని భీమవరం, తాడేపల్లి గూడెం, తణుకు, పాలకొల్లు, నర్సాపురం, ఆచంట, ఉండి నియోజకవర్గాలకు రూ.70 కోట్లు కేటాయించారు. ప్రతి నియోజకవర్గం లోని గ్రామాలకు రూ.10 కోట్లు వంతున మంజూరుచేశారు. ఈ నిధులతో గ్రామాల్లో ప్రాధాన్యతా క్రమంలో ఏం చేయాలో ఈ సభలు ప్రణాళికలు వేయను న్నాయి. ఈ సభలను మరింత పటిష్టంగా నిర్వహించేందుకు ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఉన్నతాధికారులు ఆదేశాలిచ్చారు. గ్రామసభల ద్వారా లింకు రోడ్లు, సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులకు ఆమోదం తెలపనున్నారు. దీంతో ఏళ్ల తరబడి ప్రజా సమస్యలకు పరిష్కారం లభించనుంది. జిల్లాలోని 409 పంచాయతీల్లోనూ శుక్రవారం గ్రామ సభలకు కూటమి శ్రేణులు సిద్ధమయ్యాయి.

గతంలో కష్టాలెన్నో

వైసీపీ హయాంలో ఆర్థిక సంఘం నిధులను దారి మళ్లించారు. ఆ తర్వాత ఆ సొమ్మును విద్యుత్ బకాయిలకు జమ చేసినట్టు ప్రకటించారు. ఒక ఆర్థిక సంవత్సరంలో నిధులన్ని ప్రభుత్వం వినియోగించుకుంది. ఆ తర్వాత కేంద్రం నేరుగా పంచాయతీలకు నిధులు జమ చేయాలని నిర్ణయించింది. ప్రత్యేకంగా ఖాతాలు తెరిచారు. నిధులు పంచాయతీలకు జమ అయినా సరే వైసీసీ ప్రభుత్వం షరతులు విధించింది. విద్యుత్ బిల్లుల కోసం 50 శాతం ఖర్చు పెట్టాలని స్పష్టం చేసింది. అప్పుడే మిగిలిన 50 శాతం నిధులను ఖర్చు పట్టుకునే అవకాశం కల్పించింది. లేదంటే సబ్ ట్రెజరీ కార్యాలయాల్లో బిల్లులకు అనుమతి లేకుండా మౌఖిక ఆదేశాలు జారీ చేసింది. ఇలా పంచాయతీలకు ముప్పు తిప్పలు పెట్టింది, బకాయిలు పడ్డారంటూ విద్యుత్ శాఖ పంచాయతీలకు సరఫరా నిలిపివేసింది.

ఆర్థిక సంఘం నిధులు ఖర్చు చేసేదెలా ?

ఆర్థిక సంఘం నిధులను జమ చేసిన ప్రభుత్వం ప్రజలకు మౌలిక వసతులు కల్పించేలా ఖర్చు పెట్టుకునే మార్గదర్శకాలు విడుదల చేస్తుందని భావిస్తున్నారు. ప్రధానంగా గ్రామాల్లో జలజీవన్ మిషన్ నిలిచిపోయింది. వైసీపీ హయాంలో మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడంతో పనులు ముందుకు సాగలేదు. గ్రామాల్లో పైప్‌లైన్‌లు వేయకుండానే పనులు చేసినట్లు శిలా ఫలకాలు వేసేశారు. తాజాగా కూటమి ప్రభుత్వం జల జీవన్ మిషన్‌పై దృష్టి పెట్టింది. గ్రామాల్లో అంతర్గతంగా పైప్‌లైన్‌లు వేయడం, ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ఇవ్వడం వంటి వసతులను జలజీవన్ మిషన్‌లో చేపడుతున్నారు. అందుకోసం ఆర్థిక సంఘం నిధులను ఖర్చు పెట్టే విధంగా చర్యలు తీసుకుంటారని భావిస్తున్నారు. అయితే ఎంత శాతం మంచినీటి వసతులకు కేటాయిస్తారనేది వేచి చూడాలి.

పల్లెలు, పట్టణాలకు ఆర్థిక స్వేచ్ఛ





సీఎఫ్‌ఎంఎస్ నుంచి మునిసిపాలిటీలకు మినహాయింపు

- నగరపాలక సంస్థల్లో ఇప్పటికే అమలు
- ఐఏఎస్ అధికారులకు 40 శాతం నిధులు వెచ్చించే అవకాశం
- మున్సిపాలిటీలకు ఇవ్వాలన్న ఆలోచనలో ప్రభుత్వం

మున్సిపాలిటీ నిధులకు కాస్త వెసులుబాటు ఇవ్వాలన్న ప్రతిపాదన తెరపైకి వచ్చింది. నగరపాలక సంస్థల మాదిరిగానే మున్సిపాలిటీలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఇవ్వాలని ప్రభుత్వ స్థాయిలో కసరత్తు జరుగుతోంది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ఆ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదించనుంది. కూటమి ప్రజా ప్రతినిధులు ప్రభుత్యం ముందుకు ప్రతిపాదనలు తీసుకువెళ్లాలని యోచిస్తున్నారు. ఆస్తి పన్ను, నీటి పన్ను, ఎల్ఆర్ఎస్, బీపీఎస్ అమలు ద్వారా వచ్చే ఆదాయం అంతా సీఎఫ్ఎంఎస్ పరిధిలోకి వెళుతోంది. మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులకు, పారిశుధ్య నిర్వహణ, మంచినీటి సరఫరా వంటి బిల్లుల కోసం సీఎఫ్ఎంఎస్‌లో ప్రతిపాదిస్తున్నారు.

(భీమవరం-ఆంధ్రజ్యోతి)

ప్రభుత్వం బిల్లులు మంజూరు చేసే వరకు ఇప్పటి వరకు మునిసి పాలిటీలు వేచి చూడాల్సి వస్తోంది. ఫలితంగా కాంట్రాక్టర్లు పనులు చేయాలంటే సాహసం చేయ లేకపోతున్నారు. పారిశుధ్య వాహనాలకు డీజిల్ డబ్బుల కోసం రెండు నెలలపాటు బంక్ యజమానులు వేచి చూస్తూ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. కేవలం అవుట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలను మాత్రమే విడుదల చేస్తు న్నారు. కాంట్రాక్ట్ బిల్లులకు నెలల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. వైసీపీ హయాంలో బిల్లులు చెల్లించడానికి నానా తిప్పలు పెట్టారు. ఎన్నికల ముందు మాత్రం వైసీపీ నేతల అనుకూలురుకు పెద్ద మొత్తంలో బిల్లులు మంజూరు చేసే శారు. అప్పటి నేతలు ఒకరిద్దరు జిల్లాలో బిల్లులు మం జూరు చేయించుకోవడంలో ముందు వరుసలో ఉన్నారు. ఎన్ని కల ముందు వరకు ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయడా నికి ఎన్నో ఇబ్బందులు పెట్టింది. అభివృద్ధి పనులు స్తంభించి పోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అభివృద్ధి పనుల్లో పురోగతి ఉంటుందని ఆశిస్తున్నారు. సీఎఫ్ ఎంఎస్‌లో బిల్లులు క్లియరెన్స్ అయిన తర్వాత పనులు ప్రారంభిద్దామన్న ఉద్దేశంలో కాంట్రాక్టర్‌లు ఉన్నారు.

నగరపాలక సంస్థలకు మేలెంతో

నగర పాలక సంస్థల్లో ఐఏఎస్ అధికారులకు మాత్రం ఆస్తి పన్ను, నీటి పన్ను, ఇతర మార్గాల్లో వచ్చే ఆదాయంలో 40 శాతం నిధులు వెచ్చించుకోవడానికి స్వాతంత్ర్యం ఉంది. సీఎఫ్ ఎంఎస్‌తో సంబంధం లేకుండా చెక్కులు మంజూరు చేస్తుం టారు. దీంతో నగరపాలక సంస్థల్లో అభివృద్ధి పనులు ఆశాజ నకంగా ఉంటాయి. అదే మున్సిపాలిటీలకు వచ్చేసరికి సీఎఫ్ ఎంఎస్ నియంత్రణ ఉంటోంది. నగర పాలక సంస్థల మాదిరి గానే మున్సిపాలిటీలకు అవకాశం కల్పిస్తే అభివృద్ధికి ఆస్కారం ఉంటుంది. కాంట్రాక్టర్లు పనులు నిర్వహించేందుకు వెసులు బాటు ఉంటుంది. అయితే కార్పొరేషన్‌లకు మాత్రం పాలకవ ర్గాలు ఉన్నాయి. ప్రాధాన్యతలకు అనుగుణంగా అభివృద్ధి పను లు చేపడుతుంటారు. వైసీపీ హయాంలో మున్సిపాలిటీలకు పాలకవర్గాలు లేకుండాపోయాయి. దీంతో ప్రభుత్వంపై ఒత్తిడి చేసే అవకాశం లేకుండాపోయింది. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి రావడంతో నగరపాలక సంస్థల మాదిరిగానే కొంత మేర ఆర్థిక స్వాతంత్ర్యం ఇవ్వాల న్న ఆలోచన చేస్తున్నారు. మున్సిపల్ శాఖ ప్రభుత్వానికి ఆ దిశగా ప్రతిపాదనలు చేయాలంటూ కూటమి నేతలు పావులు కదుపుతున్నారు. అది నెరవేరితే పట్టణాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుంది.

మున్సిపాలిటీలకు పెరుగుతున్న ఆదాయం

మున్సిపాలిటీలకు ఆదాయం పెరుగుతోంది. గతంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆస్తి పన్ను పెరిగింది. వైసీపీ హయాంలో ఏటా 15 శాతం పన్ను పెంచుతూ వచ్చారు. దీంతో మున్సిపాలిటీలకు ఆదాయం పెరిగింది. భీమవరంలో ప్రతి ఏటా రూ.25 కోట్ల ఆదాయం లభిస్తోంది. తాడేపల్లిగూడెంలో రూ.15 కోట్లు, తణుకులో రూ.12 కోట్లు, పాలకొల్లులో రూ.10 కోట్లు, నర్సాపురంలో గరిష్ఠంగా రూ.8 కోట్ల వరకు ఆదాయం ఉంటోంది. అందులో కొంత మేర అయినా మున్సిపాలిటీలు ఖర్చు పెట్టుకునే అవకాశం కల్పించే దిశగా కూటమి ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టారు. ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నారు.

వైసీపీ సొంత ప్రయోజనాలకు..

వైసీపీ హయాంలో అప్పటి నేతలు సొంత ప్రయోజనాలకు పెద్దపీట వేశారు. తాడేపల్లిగూడెం వంటి మున్సిపాలిటీల్లో కంకర రహదారులకు రూ.6 కోట్లు వెచ్చించారు. దీనివల్ల సీసీ రహదారులకు అవకాశం లేకపోయింది. వైసీపీ నేతల కమీషన్ల కోసం కంకర రహ దారులు వేశారు. ఇప్పుడు అటువంటి దుబారా లేకుండా సీసీ రహదారులు, డ్రెయిన్‌లకు ప్రణాళికలు రచిస్తున్నారు. బిల్లులు మంజూరైతే పనులు నిర్వహిద్దా మన్న పరిస్థితిలో కాంట్రాక్టర్‌లు ఉన్నారు. ఇప్పటికే పల్లెల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేపడు తు న్నారు. కొత్త పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నారు. పట్టణాలకు సొంత ఆదాయం ఆధార మవుతోంది. అది కూడా ఖర్చు పెట్టలేని స్థితిలో మున్సిపాలి టీలు ఇబ్బందులు పడుతున్నాయి. అభివృద్ధి పనులు జరగా లంటే సీఎఫ్ఎంఎస్ నుంచి కొంత మేర నిధులకు మినహా యింపు ఇవ్వాలన్న ప్రతిపాదన కూటమి నేతల నుంచి వినిపిస్తోంది. జిల్లాలో కూటమి ఎంఎల్ఏలు చొరవపైనే ఇప్పుడు మున్సిపాలిటీలకు నిధులు వెచ్చించుకునే వెసులు బాటు ఆధారపడి ఉంది.

నరసాపురం పురపాలక సంఘం

హెచ్చరిక

R.O.C.No.412/2024/G2 Dt : 22.08.2024

ప్రజలకు తెలియచేయడము ఏమనగా ఈ క్రింది జాబితాలో పొందుపరిచిన స్థలము/ప్లాట్లు ఎటువంటి అనుమతులూ లేకుండా అనధికారముగా వేసియున్నారు

క్రమ. సంఖ్య	అనధికార లే అవుట్ పేరు	విస్తీర్ణం (ఎకరాలలో)	సర్వే నెంబర్	గ్రామము	మండలం
1	స్టేషన్‌పేట	ఎ 1.580 సెంట్లు	357/2A,357/28,357/3A	చినమామిడిపల్లి	నరసాపురం
2		ఎ 0.70 సెంట్లు	283/1		నరసాపురం
3		ఎ 0.70 సెంట్లు	360/1B, 360/2		నరసాపురం
4	జవదాలపేట	ఎ 2.34 సెంట్లు	184/2		నరసాపురం
5	గ్రీన్ నగర్	ఎ 1.15 సెంట్లు	311/1		నరసాపురం
6	ONGC రోడ్డు	ఎ 0.80 సెంట్లు	174/4, 175/1		నరసాపురం
7	చినమామిడిపల్లి	ఎ 4.11 సెంట్లు	221/1,221/2,221/3,221/4		నరసాపురం
8	ONGC రోడ్డు	ఎ 0.45 సెంట్లు	190/1, 190/2		నరసాపురం
9	చినమామిడిపల్లి	ఎ 1.0 సెంట్లు	240-1D, 252/1A		నరసాపురం
10	జవదాలపేట	ఎ 0.80 సెంట్లు	166/1A, 166/2A		నరసాపురం
11	స్టేషన్‌పేట	ఎ 3.0 సెంట్లు	356/3,356/4		నరసాపురం
12	చినమామిడిపల్లి	ఎ 4.09 సెంట్లు	225/1,1225/,2,226/2		నరసాపురం
13	ONGC రోడ్డు	ఎ 0.88 సెంట్లు	235/1D		నరసాపురం
14	చినమామిడిపల్లి	ఎ 1.07 సెంట్లు	236/4		నరసాపురం
15	రైల్వేస్టేషన్‌రోడ్డు	ఎ 2.40 సెంట్లు	262/5A, 262/5B, 262/5C, 262/5D		నరసాపురం
16	శ్రీహరిపేట	ఎ 1.00 సెంట్లు	164/2B	మాధవైపాలెం	నరసాపురం
17		ఎ 0.20 సెంట్లు	167/2B		నరసాపురం
18	అయ్యంగారిస్ట్రీట్	ఎ 2.0 సెంట్లు	567/7,567/8,567/9/567/10	రుస్తుంబాద	నరసాపురం
19	క్రిస్టియన్‌పేట	ఎ 1.0 సెంట్లు	181/1		నరసాపురం
20	కొత్తకాలనీ	ఎ 0.46 సెంట్లు	611/4A/10,611/4A/11,611/4A/12		నరసాపురం
21	ఆదర్శనగర్	ఎ 5.00సెంట్లు	629/2		నరసాపురం
22	జంగంవారిస్ట్రీట్	ఎ 2.86సెంట్లు	630/1		నరసాపురం
23	పీవర్స్ కాలనీ రోడ్డు	ఎ 1.88సెంట్లు	624/1		నరసాపురం
24	కంబాలవారిస్ట్రీట్	ఎ 2.88సెంట్లు	620		నరసాపురం
25	పీవర్స్ కాలనీ రోడ్డు	ఎ 0.50సెంట్లు	462/1		నరసాపురం
26	పీవర్స్ కాలనీ రోడ్డు	ఎ 1.19సెంట్లు	623/16B		నరసాపురం
27	కొల్లబత్తులవారి మెరక	ఎ 0.69సెంట్లు	467/7y		నరసాపురం
28	కొల్లబత్తులవారి మెరక	ఎ 0.46సెంట్లు	467/7q		నరసాపురం
29	కొల్లబత్తులవారి మెరక	ఎ 0.47సెంట్లు	467/7A		నరసాపురం
30	కొల్లబత్తులవారి మెరక	ఎ 0.94సెంట్లు	455/3,455/2		నరసాపురం
31	కొల్లబత్తులవారి మెరక	ఎ 0.84సెంట్లు	455/3,455/1		నరసాపురం
32	కొల్లబత్తులవారి మెరక	ఎ 0.46సెంట్లు	457/1,457/2,457/3i		నరసాపురం
33	కొల్లబత్తులవారి మెరక	ఎ 0.30సెంట్లు	463/3C,3B		నరసాపురం
34	కాలికంబ కాలువ గట్టు	ఎ 1.00సెంట్లు	473/2		నరసాపురం
35	క్రిస్టియన్‌పేట	ఎ 1.50 సెంట్లు	588/1,588/2,588/3,584		నరసాపురం
36		ఎ 1.15 సెంట్లు	162(P)		నరసాపురం
37		ఎ 1.00 సెంట్లు	592(P)		
38	మాలెంస్ట్రీట్	ఎ 1.50 సెంట్లు	641(P)		నరసాపురం
39	అంకానివారిపాలెం	ఎ 1.00 సెంట్లు	68	నరసాపురం	నరసాపురం
40	గాంధీనగర్	ఎ 0.90 సెంట్లు	38/1D	నరసాపురం	నరసాపురం
41	పీచుపాలెం	ఎ 2.90 సెంట్లు	35/1,35/2,35/5,35/6	నరసాపురం	నరసాపురం

కావున పైన తెలియపరచిన లే అవుట్ల నందు స్థలము లేక ప్లాట్లు కొనుగోలు చేయుట చట్ట విరుద్ధము మరియు ఈ ప్లాట్లకు అమ్మకము, కొనుగోలుకు వీలు లేకుండా రిజిస్ట్రేషన్లు చేయబడవు మరియు ఎటువంటి భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయబడవు, మౌలిక వసతులు అనగా రోడ్లు, కరెంటు, నీరు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించబడవు. దీని ని గమనించవలసినదిగా విజ్ఞప్తి.
గమనిక:- అనధికారముగా లే అవుట్ వేసి మరియు అమ్మకాలు చేయుచున్న స్థల యజమానుల లేదా డెవలపర్ల పైన చట్ట పరమైన చర్యలు తీసుకోబడతాయి.

సం/- **మున్సిపల్ కమిషనర్,**
నరసాపురం మునిసిపాలిటీ.

భీమవరం కమిషనర్‌గా రామచంద్రారెడ్డి

అసిస్టెంట్ కమిషనర్ శ్రీవిద్య సామర్లకోట కమిషనర్‌గాను, నరసాపురం కమిషనర్ వెంకటేశ్వరరావు ఒంగోలుకు బదిలీ

భీమవరం టౌన్, ఆగస్టు 22 : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా మునిసిపల్ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో డీఎల్ డీవోగా పనిచేస్తూ డిప్యుటేషన్‌పై గత ఏడాది ఆగస్టులో భీమవరం మునిసిపల్ కమిషనర్‌గా బాధ్యతలను చేపట్టిన ఎం.శ్యామలను తిరిగి మాతృ శాఖకు పంపించారు. ఆమె స్థానంలో ఆదోనిలో మునిసిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డిని కమిషనర్‌గా నియమించారు. భీమవరం అసిస్టెంట్ కమిషనర్ శ్రీవిద్యను సామర్లకోట కమిషనర్‌గా నియమించారు. నరసాపురం మునిసిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావును ఒంగోలు కమిషనర్‌గా బదిలీ చేశారు. ఈ రెండు స్థానాల్లోనూ ఎవరిని నియమించలేదు.

తణుకు పురపాలక సంఘం

హెచ్చరిక

R.O.C.No.140/2024/G1 Dt : 22.08.2024

పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఈ క్రింది జాబితాలో పొందుపరచిన స్థలము/ప్లాట్లు ఎటువంటి అనుమతులు లేకుండా అనధికారముగా లేఅవుట్లు వేసియున్నారు.

క్రమ. సంఖ్య	అనధికార లే అవుట్ పేరు	విస్తీర్ణం (ఎకరాలలో)	సర్వే నెంబర్	గ్రామము	మండలం
1	పాఠశాల సంఖ్య3 వెనక వైపు, ఇరగవరం రోడ్డు,వార్డు13	0.5	350/1p	తణుకు	తణుకు
2	MDN నగర్, వీరభద్రపురం,వార్డు15	1.43	42/1B Part,42/6,42/7 42/9A	వీరభద్రపురం	తణుకు
3	MDN నగర్, వీరభద్రపురం,వార్డు15	1.9	47/1,47/2,47/4 47/5	వీరభద్రపురం	తణుకు
4	రోటరీ నగర్, వీరభద్రపురం,వార్డు15	3.69	39/1A,47/1A,6,9,10 11A,14	వీరభద్రపురం	తణుకు
5	రోటరీ నగర్, వీరభద్రపురం,వార్డు15	0.76	40/6,7	వీరభద్రపురం	తణుకు
6	కొండలమ్మ గుంత రోడ్డు వార్డు11	3.8	471/4B,471/6,472/3, 472/4,471/7,471/1,	తణుకు	తణుకు
7	ఇరగవరం రోడ్ రెడ్డి మరియు రెడ్డి లేఅవుట్ దగ్గర,వార్డు11	1.3	351	తణుకు	తణుకు
8	ఇరగవరం రోడ్డు,వాసవి జ్యోతి వృద్ధాశ్రమం దగ్గర,వార్డు11	1.4	404	తణుకు	తణుకు
9	అజ్జరం రోడ్, వార్డు7	1.75	593	తణుకు	తణుకు
10	అజ్జరం రోడ్, వార్డు7	3.75	48 & 60	తణుకు వేమవరం	తణుకు
11	టిడ్కోహౌస్ రోడ్, వార్డు7	1.25	489	తణుకు	తణుకు

కావున పైన తెలియపరచిన లే అవుట్ల నందు స్థలము లేక ప్లాట్లు కొనుగోలు చేయుట చట్ట విరుద్ధము మరియు ఈ ప్లాట్లకు అమ్మకము, కొనుగోలుకు వీలు లేకుండా రిజిస్ట్రేషన్లు చేయబడవు మరియు ఎటువంటి భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయబడవు, మౌలిక వసతులు అనగా రోడ్లు, కరెంటు, నీరు, డ్రైనేజ్ సదుపాయములు కల్పించబడవు. దీనిని గమనించ వలసినదిగా విజ్ఞప్తి.
గమనిక:- అనధికారముగా లే అవుట్ వేసి మరియు అమ్మకములు చేయుచున్న స్థల యజమానులు లేదా డెవలపర్ల పైన చట్టపరమైన చర్యలు తీసుకోబడును.

సం/- **మున్సిపల్ కమిషనర్,**
తణుకు మునిసిపాలిటీ.

దిగమర్రు వద్ద రూ.100 కోట్లతో వంతెన



నమూనా వంతెన

- వశిష్ఠ వారధి టెండర్లు 12కి వాయిదా
- పాలకొల్లు రోడ్ నుంచి 216 బైపాస్

నరసాపురం, ఆగస్టు 22 : నరసాపురం-పాలకొల్లు రోడ్‌లోని దిగమర్రు వద్ద భారీ వంతెన నిర్మించనున్నారు. దిగమర్రు నుంచి ఆకివీడు వరకు చేపట్టే 165 నాలుగు వరుసల జాతీయ రహదారి పనుల్లో భాగంగా నిడదవోలు పంట కాల్వ, రైల్వే పట్టాలపై ఈ వంతెన నిర్మించనున్నట్లు జాతీయ రహదారుల సంస్థ ఈఈ సంజీవరాయుడు చెప్పారు. దీనికి రూ.100 కోట్లపైనే ఖర్చు అవుతుందని ప్రాథమిక అంచనా వేసినట్లు ఆయన గురువారం ఆంధ్రజ్యోతికి వివరించారు. పాలకొల్లు మండలం దిగమర్రు నుంచి పామర్రు వరకు 114 కిలోమీటర్ల నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఆకివీడు-పామర్రు మధ్య పనులు మొదలయ్యాయి. త్వరలో దిగమర్రు నుంచి ఆకివీడు వరకు 40 కిలోమీటర్ల మేర పనులు ప్రారంభించనున్నారు. బడ్జెట్‌లో దీనికి రూ.1200 కోట్లు కేటాయించారు. ప్రధానంగా పంట కాల్వ, దానికి కిలోమీటర్ దూరంలో నరసాపురం-పాలకొల్లు రైల్వేలైన్ ఉంది. ఈ రెండింటిని కలుపుతూ ఒకటిన్నర కిలోమీటర్లు రైల్ ఓవర్ బ్రిడ్జి(ఆర్వోబీ) వెహికల్స్ అండర్ ప్రోసెస్ (వీయూపీ) తరహాలో భారీ వంతెనను నిర్మిస్తున్నారు. దిగమర్రు వద్ద నరసాపురం-పాలకొల్లు రోడ్‌పై నుంచి వీయూపీ పద్ధతిలో, రైల్వేలైన్ వద్ద ఆర్వోబీ పద్ధతిలో ఈ వంతెన ఉంటుంది. దీనివల్ల పాలకొల్లు-నరసాపురం రహదారిపై వాహనాలు వంతెన కింద నుంచి వెళతాయి.

నరసాపురం మండలం రాజుల్లంక వద్ద నిర్మించనున్న వశిష్ఠ వారధి నిర్మాణ టెండర్లు మళ్లీ వాయిదా పడ్డాయి. షెడ్యూల్ ప్రకారం మంగళవారం టెండర్లు తెరవాల్సి ఉంది. దీనిని వచ్చే నెల 12కి వాయిదా వేశారు. ఇప్పటి వరకు ఈ టెండర్లు 12సార్లు వాయిదాపడ్డాయి. రూ.500 కోట్లతో నిర్మించే ఈ వంతెనకు 2022 నవంబరులో అప్పటి సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. భూసేకరణలో కొందరు రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో టెండర్లు వాయిదా పడుతూ వస్తున్నాయి.

తీరం వెంబడి నిర్మించిన 216 జాతీయ రహదారి నరసాపురం పట్టణం మీద కాకుండా బైపాస్ మీదుగా మళ్లించేందుకు ఎన్‌హెచ్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ప్రస్తుతం ఈ రహదారి జిల్లాలో చించినాడ నుంచి లోసరి వరకు 51 కిలోమీటర్ల మేర సాగుతుంది. 90 శాతం పనులు పూర్తయ్యాయి. ట్రాఫిక్‌ను విడిచిపెట్టారు. నరసాపురం మీదుగా రహదారి వెళుతుండటంతో దీనిని బైపాస్ రూపంలో మళ్లించాలని ఎన్‌హెచ్ అధికారులు యోచిస్తున్నారు.

వాన కురిసింది..

ఆచంట/పాలకొల్లు అర్బన్/ఉండి, ఆగస్టు 22 : కొన్ని రోజులుగా ఎండలతో ఉక్కిరి బిక్కిరి అయిన ప్రజలకు గురువారం ఉండి, ఆచంట, పాలకొల్లులో రెండు గంటలపాటు కురిసిన కుండపోతతో సేద తీరారు. ప్రయాణికులు, వాహనదారులు తడిసిముద్దయ్యారు. పలుచోట్ల రోడ్లు, పల్లపు ప్రాంతాలు సైతం జలమయం అయ్యాయి. ఉదయం నుంచి మబ్బులతో నిండి ఉన్న ఆకాశం మధ్యాహ్నానికి భారీ వర్షంగా మారింది.



ఆచంటలో.. జోరువాన

రైళ్ల దారి మళ్లింపు
- ఈ నెల 25 నుంచే ఏలూరులో వందే భారత్‌కు హాల్ట్

చేతబడి నెపంతో పళ్లు పీకేశారు
వృద్ధురాలిపై ఘాతుకం

అనుమానంతో భార్య మెడ కోసేశాడు
ప్రేమించి.. పెళ్లి చేసుకుని మరీ ఘోరం

7

25 నుంచి ఏలూరులో వందే భారత్‌కు హాల్ట్

ఏలూరు క్రైం, ఆగస్టు 22 : విశాఖపట్నం-సికింద్రాబాద్ - విశాఖపట్నం మధ్య నడుస్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 25 నుంచి ఏలూరు పెద్ద రైల్వే స్టేషన్‌లో ఆగనుంది. ఈ మేరకు విజయవాడ దక్షిణమధ్య రైల్వే అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. 25న రైలు నంబర్ 20708 విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్ళే రైలు సాయంత్రం 5.54 (17.54) గంటలకు ఆగి 5.55 గంటలకు బయలుదేరి వెళ్తుంది. సికింద్రాబాద్ నుంచి విశాఖపట్టణం వెళ్ళే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఏలూరు పెద్ద రైల్వే స్టేషన్‌లో ఉదయం 9.49 గంటలకు ఆగి 9.50 గంటలకు బయలుదేరి వెళ్తుంది. ఒక్క నిమిషం మాత్రమే రైలుకు హాల్ట్ ఇచ్చారు. 25 సాయంత్రం 5.54 గంటలకు ఏలూరు పెద్ద రైల్వే స్టేషన్‌లో ఈ రైలు ప్రారంభోత్సవ కార్యక్రమం జరపనున్నారు. 26 ఉదయం 9.50 గంటలకు సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్ళే రైలుకు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

పలు రైళ్లు దారి మళ్లింపు

- ఏలూరు మీదుగా వెళ్ళే కొన్ని రైళ్ళను దారి మళ్ళిస్తున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.
- రైల్ నెంబర్ 11019 ఛత్రపతి శివాజీ టెర్మినస్ - భువనేశ్వర్ రైలు సెప్టెంబర్ 2,4,6,7,9,11,13,14,16,18,20, 21, 23, 25, 27, 28 తేదీలలో ఏలూరు మీదుగా కాకుండా విజయవాడ నుంచి గుడివాడ, భీమవరం టౌన్, నిడదవోలు మీదుగా వెళుతుంది. ఈ నేపథ్యంలో ఏలూరు - తాడేపల్లిగూడెం స్టేషన్‌లో రైలు రాకుండా రాకపోకలు నిలిచిపోనున్నాయి.
- రైల్ నెంబర్ 13351 ధన్‌బాద్ - అల్పాజ్ రైలు సెప్టెంబర్ 2 నుంచి 29వ తేదీ వరకూ దారి మళ్ళించారు. ఈ రైలు కూడా తాడేపల్లిగూడెం - ఏలూరు మీదుగా రాకపోకలు నిలిచిపోనున్నాయి.
- రైల్ నెంబర్ 18111 టాటా - యశ్వంత్‌పూర్ సెప్టెంబర్ 5, 12, 19, 26 తేదీలలో ఏలూరు మీదుగా రాకుండా నిడదవోలు, భీమవరం టౌన్, గుడివాడ, విజయవాడ మీదుగా వెళుతుంది.
- రైల్ నెంబర్ 12376 జాసిద్ - తాంబ్రమ్ రైలు సెప్టెంబర్ 4, 11, 18, 25 తేదీలలో ఏలూరు మీదుగా రాకుండా నిడదవోలు, భీమవరం టౌన్, గుడివాడ, విజయవాడ మీదుగా వెళుతుంది.
- రైల్ నెంబర్ 22837 అట్టాయ్ - ఎర్నాకుళం రైలు సెప్టెంబర్ 2, 9,16,23 ఏలూరు మీదుగా రాకుండా నిడదవోలు, భీమవరం టౌన్, గుడివాడ, విజయవాడ మీదుగా వెళుతుంది.

ఆక్వా రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు



మాట్లాడుతున్న మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు

గణపవరం, ఆగస్టు 22: ఆక్వా సాగులో రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు కోరారు. గురువారం గణపవరంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆక్వా రైతులకు, డీలర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపెడా సంస్థల ద్వారా మన జిల్లా నుంచి ఎగుమతి అయ్యే ఆక్వా ఉత్పత్తుల కోసం వారి వద్దే నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. ఎంపెడా అధికారి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఆక్వా ధరలు ఆటుపోట్లు, మార్కెట్ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేసుకుని రైతులు సాగు చేయాలన్నారు. ఎంపెడా దరఖాస్తు ప్రక్రియను రైతులకు ఆయన వివరించారు. మత్స్యశాఖ అభివృద్ధి అధికారి ఏడుకొండలు మాట్లాడుతూ రీరిక్షించుకున్న తరువాతే వాడుకోవాలన్నారు. ఈసమావేశంలో ఎఫ్‌డీవో శివరామకృష్ణ, మత్స్యశాఖ సిబ్బంది షర్మిల, భాస్కర్ పాల్గొన్నారు.

బాలికల వసతి గృహం నిర్వహణకు దరఖాస్తులు

భీమవరం టౌన్, ఆగస్టు22 : ప్రత్యేక అవసరాలు కలిగిన బాలికలకు వసతి గృహం నిర్వహణకు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి బి. సుజాతా రాణి కోరారు. ఆకివీడు మండలం పెదకాపవరం గ్రామంలో నిర్మిస్తున్న ప్రభుత్వ భవనంలో ప్రత్యేక అవసరాలు కలిగిన బాలికలకు వసతి గృహం నిర్వహణకు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలతో పని చేసిన అనుభవం కలిగిన స్వచ్ఛంద సేవా సంస్థల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారులు ఆయా స్వచ్ఛంద సేవా సంస్థల రిజిస్ట్రేషన్ ధ్రువీకరణ పత్రం, సంస్థ సభ్యుల వివరాలు, సంస్థ మూడు సంవత్సరాల సేవా కార్యక్రమాల వివరాలను మూడు సెట్లను ఈనెల 28వ తేదీ లోపుగా భీమవరం కలక్టరేట్ లోని జిల్లా స్త్రీ.శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో అందజేయ్యాలని కోరారు.

నేటి నుంచి భీమవరంలో రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్

భీమవరం అర్బన్, ఆగస్టు 22: మెంటే సుబ్బారావు నాగరత్నం రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు శుక్రవారం నుంచి మూడు రోజులపాటు భీమవరంలోని విజయలక్ష్మి కన్నయ్య ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్టు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అంగర వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ పోటీలు 17సంవత్సరాల లోపు బాలబాలికలకు జరుగుతాయన్నారు. గెలుపొందిన క్రీడాకారులు సెప్టెంబరు నెలలో హర్యానాలో జరిగే జాతీయ బ్యాడ్మింటన్ పోటీలలో మన రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు.

ఆలమూరులో జ్వరాలపై అధికారుల అప్రమత్తం


ఆలమూరులో ఫాగింగ్ చేస్తున్న దృశ్యం

పెనుమంట్ర, ఆగస్టు 22 : ఆలమూరు గ్రామంలో జ్వరాలు విజృంభించి వివిధ కారణాలవల్ల ముగ్గురు మృతి చెందడంతో డీఎంహెచ్‌వో ఉమామహేశ్వరరావు గురు వారం ఆలమూరు, పెనుమంట్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశా రు. గ్రామంలో జ్వర పీడుతులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆలమూరు గ్రామాన్ని సందర్శించారు. మరణాలకు కారణాలను అడిగి తెలుసుకు న్నారు. గ్రామంలో ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించి శానిటేషన్ పనులు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. విలేజ్ హెల్త్‌క్లినిక్ సెంటర్లో ఎంపీడీవో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో పి.పద్మజ, వైద్యాధికారి అనిల్ కుమార్, గ్రామ కార్యదర్శి నేలపాటి సుధారాణి, ఏఎన్ఎం కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు. ఆలమూరు గ్రామంలో జ్వరాలతో చికిత్స పొందుతూ మరణించిన సత్తి గీత, కాలా తిరపతయ్య , దిగమర్తి వెంకట నాగలక్ష్మి కుటుంబ సభ్యులను ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు వెంకట్ పరామర్శించారు. మరణానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. నాయకులు కడలి ఏడుకొండలు, అయ్యప్ప రెడ్డి, శంకరం, సుధారాణి పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలను పూజించండి

కైకలూరు ఆగస్టు 22: మట్టి వినాయకుని విగ్రహాలు పూజించాలని పర్యావరణాన్ని పరరిరక్షించుకోవాలని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు కొండ్రెడ్డి చిట్టెమ్మ పిలుపునిచ్చారు. కైకలూరులో గురువారం సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి ర్యాలీ నిర్వహించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పడి 20 ఏళ్ల పూర్తయిన సందర్భంగా శాంతి ర్యాలీని చేపట్టారు. జాగృతి స్కూల్, మాతా స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించండి, మట్టి వినాయకుని పూజించండి ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించుకోవాలంటూ ప్లకార్డులను ప్రదర్శన చేశారు.

కర్మాగారాల్లో భద్రతపై అప్రమత్తం

అచ్యుతాపురం దుర్ఘటనతో తనిఖీలకు అధికారుల సన్నద్ధం

ఉమ్మడి పశ్చిమలో 66 ప్రమాదకర కేటగిరి పరిశ్రమలు


ఏలూరు జిల్లా అక్కిరెడ్డిగూడెం ఫ్యాక్టరీలో 2022వ సంవత్సరంలో జరిగిన అగ్నిప్రమాద దృశ్యం

ఏలూరు అర్బన్, ఆగస్టు 22: అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఫార్మా కంపెనీ దుర్ఘటన నేపథ్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ప్రమాదకర పరిశ్రమల్లో భద్రతపై కర్మాగారాల శాఖ అప్రమత్తమైంది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 66 పరిశ్రమలు ప్రమాదకర కేటగిరీలో వున్నట్టు గుర్తించారు. ఈ పరిశ్రమల్లో ఒక్కోదాంట్లో ఉత్పత్తి సామర్థ్యం మేరకు 600మంది నుంచి వేలసంఖ్యలో కార్మికులు పనిచేస్తున్నారు. ఆ మేరకు ఏదైనా ప్రమాదం తలెత్తితే అక్కడి కార్మికులతోపాటు పరిసరప్రాంతాల ప్రజలకు ముప్పువాటిల్లే అవకాశంవున్న కేటగిరి -ఏ (పబ్లిక్ డొమైన్) పరిశ్రమలు ఏలూరుజిల్లాలో 4, పశ్చిమగోదావరిజిల్లాలో 2 ఉన్నట్టుగా సంబంధిత విభాగంలో చేర్చారు. మిథేన్‌గ్యాస్, ఎల్పీజీ గ్యాస్‌లను అధిక ఒత్తిడితో వినియోగిస్తూ బర్నర్లు మొదలైన భారీయంత్రాలతో ఉత్పత్తుల తయారీ కేటగిరీ-ఏ పరిశ్రమల్లో జరుగుతోంది. ఇటువంటివాటిలో టైల్స్ పరిశ్రమలు, యూనిట్లు, గ్యాస్‌పైప్‌లైన్ ప్రెజర్ పుష్ యూనిట్ ఉమ్మడిజిల్లాలో ఉంగుటూరు, నడిపల్లి, కొప్పాక, తణుకులలో ఉన్నాయి. ఇక కేటగిరీ-బిలో ప్రజల భద్రతకు నేరుగా ప్రమాదంలేని పరిశ్రమలు మొత్తం 60ఉండగా, ఇవి ఏలూరుజిల్లాలో 20, పశ్చిమగోదావరిజిల్లాలో 40ఉన్నట్టు గుర్తించారు. ఇటువంటి పరిశ్రమల్లో రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్లు, మిల్క్ డైరీలు, క్రిమిసంహారక మందుల తయారీ ఫ్యాక్టరీలు, రైస్‌బ్రాన్ ఆయిల్ పరిశ్రమలు, పామాయిల్ ఫ్యాక్టరీలున్నాయి. చివరిసారిగా ఏలూరుజిల్లాలో ముసునూరు మండలం అక్కిరెడ్డిగూడెం పోరస్ కెమికల్ ఫ్యాక్టరీలో 2022 ఏప్రిల్ 13 రాత్రి జరిగిన రియాక్టర్ విస్ఫోటనం ఘోరదుర్ఘటనలో 10మంది కార్మికులు దుర్మరణం చెందగా, స్థానికుల నుంచి పెద్దఎత్తున ప్రతిఘటన రావడంతో ఆ పరిశ్రమను మూసివేశారు. తాజాగా అచ్యుతాపురం దుర్ఘటన నేపథ్యంలో ఉమ్మడిజిల్లాలో కర్మాగారాలశాఖ వద్ద రిజిస్టర్ అయిన కేటగిరి- ఏ, బి పరిశ్రమల్లో భద్రతాప్రమాణాలు, పరికరాల సామర్థ్యం, ప్రమాదాలు జరిగినపుడు లేదా జరగకుండా కార్మికులకు చేపట్టిన భద్రతాచర్యలు తదితర అంశాలపై ఏపీ కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ), ఇతర శాఖలను సమన్వయపరుచుకుని క్షేత్రస్థాయి తనిఖీలకు వెళ్ళేందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు. ప్రస్తుతం కంప్యూటర్ ఆధారిత పర్యవేక్షణ, ర్యాండమ్‌గా తనిఖీలు చేసి నివేదికలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు.

భద్రతా చర్యలు పటిష్టం

పెంటపాడు : కర్మాగారాలలో జరుగుతున్న ప్రమాదాలకు పనిచేసే కార్మికులు బలి అయిపోతున్నారు. మండలంలోని ప్రత్తిపాడు ఫుడ్ ప్యాట్స్ కర్మాగారంలో కొన్ని నెలల క్రితం జరిగిన రెండు ప్రమాదాలలో ఇద్దరు మృతి చెందారు. ఇద్దరు గాయపడ్డారు. అయితే ఫ్యాక్టరీ యాజమాన్యం మృతి చెందిన కుటుంబాలకు తన వంతు సాయం చేసింది. ఆర్థిక సాయం మాత్రమే కాకుండా చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగాన్ని ప్రకటించింది. అప్పటి నుంచి ఫ్యాక్టరీలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా భద్రతా చర్యలు పటిష్టం చేసింది.

దూరవిద్య పరీక్షల్లో

అక్రమాలెన్నో..



- ప్రైవేటు సెంటర్ల అక్రమాలపై ఏలూరు ఎంపీ, ఏయూ వీసీలకు ఫిర్యాదులు

ఏలూరు అర్బన్, ఆగస్టు 22 : ఆంధ్ర విశ్వవిద్యాలయం దూరవిద్య డిగ్రీ, పీజీ పరీక్షలు కొన్ని ప్రైవేటు సెంటర్లకు కాసులవర్షాన్ని కురిపిస్తున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పరీక్షల్లో అడ్డగోలుగా డబ్బులు దండుకుంటుండంతో ప్రతిభావంతులైన విద్యార్థులకు అన్యాయంచేయడంతోపాటు, పాస్ గ్యారెంటీ భరోసాతో మొత్తం పరీక్షల విధానాన్నే అపహాస్యం చేస్తున్న వైనంపై ఏలూరు ఎంపీ మహేష్‌కుమార్ యాదవ్, యూనివర్శిటీ వైస్‌చాన్సలర్‌కు పలువురు ఫిర్యాదులు పంపించడం గమనార్హం. వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్ర విశ్వవిద్యాయం దూరవిద్య డిగ్రీ, పీజీ కోర్సుల్లో అడ్మిషన్లు, వారాంతపు తరగతులు, వార్షిక పరీక్షలు కొంతకాలం క్రితం వరకు ఏలూరు సీఆర్‌ఆర్ కళాశాల ప్రాంగణంలోని యూనివర్శిటీ స్టడీసెంటర్ ఆధ్వర్యంలో అధికారులు నిర్వహించేవారు. ఆ మేరకు యూజీసీ నుంచి స్టడీసెంటర్ నిర్వహణ నిమిత్తం కొంతమేర నిధులు విడుదలవుతుండేవి. ఇక్కడి స్టడీ సెంటర్ నిర్వహణకు ఒక కో-ఆర్డినేటర్, సిబ్బంది ఉండేవారు. ఆ మేరకు దూరవిద్య డిగ్రీ, పీజీ అడ్మిషన్లు తీసుకున్న విద్యార్థులకు క్రమం తప్పకుండా వారాంతపు తరగతులు, పుస్తకాలు అందజేత, పకడ్బందీగా పరీక్షల నిర్వహణ జరుగుతుండేవి. సహేతుక కారణాలు లేకుండానే ఆకస్మికంగా యూనివర్శిటీ స్టడీసెంటర్‌ను ఎత్తివేయడంపై విద్యార్థుల నుంచి తీవ్ర వ్యతిరేకత కొంతకాలంగా కొనసాగుతూనేవున్నా విశ్వవిద్యాలయ దూరవిద్యావిభాగం అధికారులు పట్టించుకోవడంలేదు. కాని ఏయు అధికారిక రికార్డుల ప్రకారం సీఆర్‌ఆర్ కళాశాలలో యూనివర్శిటీ స్టడీ సెంటర్ కొనసాగుతున్నట్టుగానే ఉండటం గమనార్హం. ఇదిలాఉండగా కొంత కాలంక్రితం ఏయూ దూరవిద్య యూజీ వారాంతపు తరగతులు, పరీక్షల నిర్వహణకు ఏలూరు, భీమడోలులో కొన్ని ప్రైవేటు సెంటర్లకు ఆంధ్ర విశ్వవిద్యాలయం దూరవిద్యా విభాగం అనుమతులిచ్చింది. సొంత స్టడీ సెంటర్లను విస్మరించి ప్రైవేటు సెంటర్లకు పర్మిషన్లు ఇవ్వడానికి ప్రదర్శించిన శ్రద్ధ, ఆ తదుపరి సంబంధిత సెంటర్లలో వారాంతపు తరగతులు జరుగుతున్నదీ, లేనిదీ పట్టించుకున్న నాథుడు లేడని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. వార్షిక పరీక్షలకు ముందు సమర్పించాల్సిన అసైన్‌మెంట్లను విద్యార్థుల తరఫున ఆయా ప్రైవేటు సెంటర్లే డబ్బులు తీసుకుని అందిస్తున్నాయని సమాచారం. అడ్మిషన్ ఫీజులు చెల్లించి ప్రవేశాలు పొందిన విద్యార్థుల నుంచి మళ్ళీ ఈ ప్రైవేటు సెంటర్లలో విద్యార్థుల నుంచి ముక్కుపిండి మరీ వసూళ్ళు చేస్తున్నారని తెలుస్తోంది. ప్రతీ సంవత్సరం ఆగస్టు బ్యాచ్ విద్యార్థులకు పరీక్షలు మే/జూన్ నెలల్లోను, కేలండర్ ఇయర్ బ్యాచ్ విద్యార్థులకు నవంబరు/డిసెంబరు నెలల్లో జరుగుతుంటాయి. అయితే ఈ ఏడాది నుంచి సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టడంతో ఆగస్టు బ్యాచ్ విద్యార్థులకు కొంచెం ఆలస్యంగా ఇపుడు జరుగుతున్నాయి. వీటిలో భాగంగా ఇప్పటికే 2023-24 జనవరి బ్యాచ్ పీజీ/యూజీ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విదార్థులకు నిర్వహించిన సెమిస్టర్ పరీక్షలు బుధ, గురువారాల్లో ముగియగా, ఈ పరీక్షల్లో సంబంధిత ప్రైవేటు సెంటర్లలో విద్యార్థుల నుంచి పెద్దమొత్తాల్లోనే వసూళ్ళు జరిగినట్టు ఆరోపణలు వస్తున్నాయి. ప్రతీరోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. అయితే పరీక్ష కాలవ్యవధి పూర్తయ్యాక కూడా పరీక్ష సరిగారాయని విద్యార్థుల వద్ద నుంచి డబ్బులు తీసుకుని రాత్రి 7గంటల వరకు అనధికారికంగా పరీక్షను రాయించారని సమాచారం. ప్రైవేటు సెంటర్ల నిర్వాహకులు డిమాండ్ చేసిన మేర డబ్బులిస్తే చాలు విద్యార్థులకు నచ్చిన సమయంలో సెంటర్‌కు వచ్చి పరీక్షను దర్జాగా రాసుకునే వెసులుబాటును కల్పిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. యూనివర్శిటీ నిర్ణయించిన మేరకు అడ్మిషన్ ఫీజుని చెల్లించి ప్రవేశాలు పొందినప్పటికీ సంబంధిత ప్రైవేటు సెంటర్‌లో అదనంగా మరో రెండురెట్లు డబ్బులు వసూలుచేస్తున్నారని, యూనివర్శిటీ ఫీజుగురించి ప్రశ్నించిన విద్యార్థులు రాసిన జవాబుపత్రాలు గల్లంతేనని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

నేటి నుంచి డిగ్రీ వార్షిక పరీక్షలు

ఈ నెల 23 నుంచి సెప్టెంబరు 2వరకు 2023 ఆగస్టు బ్యాచ్ డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఇయర్‌ఎండ్(వార్షిక) పరీక్షలు జరుగనున్నాయి. ఈ పరీక్షల్లోను పలు అక్రమాలకు ప్రైవేటు సెంటర్ల నిర్వాహకులు సిద్ధమవుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. మరోవైపు కొన్ని ప్రైవేటు సెంటర్లలో జరుగుతున్న పరీక్షలతంతుపై అవకతవకలు బహిర్గతంకాకుండా కొందరు మీడియా వ్యక్తులను కూడా సెంటర్ల నిర్వాహ కులు మేనేజ్‌చేస్తున్నట్టు సమాచారం. ఇక పరీక్షలు జరిగే సమయంలో స్క్వాడ్ బృందాల ఆచూకీకూడా ఉండబోదని తెలుస్తోంది. ఈ తతంగమంతా ఏలూరు ఎంపీకి, విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్‌కు ఫిర్యాదురూపంలో కొందరు విద్యార్థులు ఇప్పటికే పంపారు. యూనివర్శిటీ రికార్డులప్రకారం ఇప్పటికీ కొనసాగుతున్న స్టడీసెంటర్‌ను పూర్వపుస్థానంలోనే నిర్వహిస్తే వారాంతపు తరగతులు, పరీక్షలు పారదర్శకంగా జరగడానికి అవకాశం ఉంటుందని విద్యార్థులు అభిలషిస్తున్నారు. ప్రైవేటు సెంటర్ల ఆగడాల గురించి వెల్లువెత్తుతోన్న ఆరోపణలపై వివరణకోసం ప్రయత్నిస్తే స్థానికంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం అధికారులెవరూలేరని తెలిసింది.

ప్రతి పాఠశాలలో ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు చేయాలి

- బాలికల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు
- పశ్చిమ గోదావరి కలెక్టర్ నాగరాణి

భీమవరం రూరల్, ఆగస్టు 22 : పశ్చిమ గోదావరి జిల్లాను విద్యా ప్రమాణాలలో అగ్రస్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లాలో అమలవుతున్న విద్యా కార్యాకలాపాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్య ఎంత ముఖ్యమో విద్యాశాఖ అధికారులకు ప్రత్యేకంగా చెప్పనవసరం లేదన్నారు. విద్యా ప్రమాణాలలో జిల్లా వెనుకబాటుతనం కనిపిస్తుందని, అందరూ సమష్టి కృషితో విద్యలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని సూచించారు. ఎంఈవోలు తరుచూ పాఠశాలలను సందర్శించి మెరుగైన విద్యాబోధనకు చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్నభోజన పథకం పటిష్టంగా అమలు చేయాలని, నూరుశాతం పిల్లలు మధ్యాహ్నం భోజనం స్వీకరించేందుకు ప్రోత్సహించాలన్నారు. కొన్ని హైస్కూల్స్‌లో ప్రధానంగా విద్యార్థినులు మధ్యాహ్న భోజనం స్వీకరించడం లేదని తన దృష్టికి వచ్చిందని, వారందరినీ ప్రోత్సహించి ఒకే చోట కలిసి తినేలా అవగాహన కల్పించాలన్నారు. అవసరమైతే మెనూలో చిన్నచిన్న మార్పులు చేసి వారికి ఇష్టమైనవి వండి అందించాలని సూచించారు. ఇటీవల పాఠశాలల్లో చోటు చేసుకున్న సంఘటనలు దురదృష్టకరమని, పటిష్టమైన విద్యా వ్యవస్థలో ఇంత మంది అధికారులు పనిచేస్తున్నా సమాచారం బయటికి వచ్చేంత వరకు తెలియపోవడం ఆశ్చర్యంగాను, బాధగాను ఉందన్నారు. తరచూ విద్యార్థులతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు సమావేశమై వారికి ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలుసుకోవాలని ఆదేశించారు. ప్రతీ పాఠశాలలో ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భవిష్యత్‌లో విద్యార్థినుల పట్ల అనుచితమైన ప్రవర్తించిన ఫిర్యాదులు అందితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని గట్టిగా హెచ్చరించారు. పేరెంట్స్, టీచర్స్ సమావేశాలను నిర్వహించాలన్నారు. డీఈవో జి నాగమణి, ఎస్ఎస్‌వై పీవో శ్యాంసుందర్, మధ్యాహ్న భోజనం ప్రాజెక్టు కోఆర్డినేటర్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

30న సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

ద్వారకాతిరుమల, ఆగస్టు 22: శ్రీవారి ఆలయ అనివేటి మండప ఆవరణలో ఈనెల 30న సామూహిక వరలక్ష్మీవ్రతాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో త్రినాథరావు తెలిపారు. శ్రావణమాసంలో ఆఖరి శుక్రవారం కావడంతో మహిళాభక్తులతో ఉచితంగా ఈ పూజలు జరిపించుకొనేందుకు గాను అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. చేయించుకోవాలనే మహిళా భక్తులు తమ పేర్లను స్థానిక పాదుకా మండపం వద్దనున్న సమాచార కేంద్రంలో నమోదు చేయించుకోవాలని కోరారు.

డజను అరటి పండ్లు రూ.150



ఆకివీడు రూరల్ ఆగస్టు 22 : శ్రావణమాసం సందర్భంగా పూలు, పండ్ల ధరలు ఆకాశానంటుతున్నాయి. ప్రత్యేకంగా అరటి పళ్ళ ధరలు ఎప్పుడు లేనంతగా ధర పెరిగింది. డజను అరటి పళ్ళు రూ.150 పలుకుతున్నాయి. శ్రావణ మాసానికి ముందు అస్తం అరటిపళ్ళు రూ.50 ఉండగా శ్రావణమాసం మొదలయ్యాయ వాటి ధర అమాంతం పెరిగిపోయింది. శ్రావణ శుక్రవారం కావడంతో భక్తులు తప్పనిసరి పరిస్థితిలో కొనుగోలు చేస్తున్నారు.

ధాన్యం కొనుగోలుకు ముందస్తు ప్రణాళికలు: జేసీ

భీమవరం టౌన్, ఆగస్టు 22: ఖరీఫ్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జేసీ టి.రాహుల్ కుమార్ రెడ్డి సూచించారు. పశ్చిమగోదావరి జిల్లాలో 2లక్షల 10 వేల ఎకరాల్లో వరి పంట వేశారని, ధాన్యం కొనుగోలు 5లక్షల 30వేల మెట్రిక్ టన్నులు ప్రాథమిక అంచనగా పెట్టుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జేసీ అన్నారు. గురువారం జాయింటు కలెక్టరు చాంబరులో 2024 ఖరీఫ్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోలు ముందస్తు చర్యలుపై సంబంధిత అధికారులు, రైసు మిల్లర్స్ ప్రతినిధులతో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనుభవాలు దృష్ట్యా ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలన్నారు. వాహనాలు, గోనే సంచులు సిద్ధం చేసుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్ రైతులకు కనీస మద్దతు ధర ఒక క్వింటాలు సాధారణ రకం రూ2,300, గ్రేడ్ ఏ రకం రూ.2320 అందించి నేరుగా రైతులు బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అన్నారు.

వంద శాతం కంప్యూటరైజేషన్ కావాలి


కాళ్ళలో అధికారులతో మాట్లాడుతున్న జేసీ రాహుల్ కుమార్ రెడ్డి

కాళ్ళ, ఆగస్టు 22 : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల కంప్యూటరైజేషన్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం కోపల్లె గ్రామంలోని పీఏసీ సందర్శించి ప్యాక్స్ కంప్యూటరైజేషన్ ప్రక్రియపై సమీక్షించారు. ఈసందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి ప్యాక్స్ కంప్యూటరైజేషన్ చేయాలని, అందుకు సరిపడా పరికరాలు సిద్ధంగా ఉంచాలన్నారు. సహకార పరపతి సంఘాలలో రైతుల మెంబర్‌షిప్, రుణాలు, ఇన్వెస్టిమెంట్స్, డిపాజిట్స్ తదితర అన్నింటినీ ఆన్‌లైన్ చేయాలన్నారు. సంఘాల బలోపేతానికి కంప్యూటరైజేషన్ మొదటి మెట్టని, రైతులందరినీ ఒకే చోటకు తీసుకురావడం, రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఆధార్‌కార్డులు అందజేయాలని డిపాజిటర్లకు సూచించారు.

క్రైం కార్నర్

కానిస్టేబుల్ తారక్‌కు కన్నీటి వీడ్కోలు



ఆకివీడు, ఆగస్టు 22: సమతా నగర్‌కు చెందిన కానిస్టేబుల్ కొట్నాని తారక రామారావు (37)(తారక్) మృతదేహానికి గురువారం అధికారలాంఛనాలతో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. తారక్ విజయవాడలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. బుధవారం విజయవాడ వారధి దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో తారక్ అక్కడికక్కడే మరణించిన సంగతి తెలిసిందే. అర్థరాత్రి మృతదేహం సమతానగర్ చేరుకోవడంతో ఆ ప్రాంతం శోకసముద్రంతో కన్నీరుమున్నీరైంది. కుటుంబ సభ్యులు,స్నేహితులు ఊరేగింపుగా బర్రెలదొడ్డికి మృతుదేహాన్ని తీసుకువచ్చారు. విజయవాడ నుంచి వచ్చిన పోలీసులు అధికార లాంచనాలు నిర్వహించగా తారక్ మృతుదేహాన్ని కుటుంబ సభ్యులు దహనపర్చారు.

ఆన్‌లైన్ మోసం.. రూ.2 లక్షలకు టోకరా

జంగారెడ్డిగూడెం, ఆగస్టు 22 : పట్టణానికి చెందిన మోటేపల్లి రాజేంద్రప్రసాద్ ఆన్‌లైన్ మోసానికి గురై తన బ్యాంకు అకౌంటు నుంచి రూ.2 లక్షలు నగదు పోగొట్టుకున్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు స్టేషన్ రైటర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ నెల 7వ తేదీన బాధితుడు రాజేంద్రప్రసాద్ ఫోన్‌కు ఒక లింకుతో కూడిన మెసేజ్ రావడంతో వెంటనే లింకు మీద నొక్కగానే తన అకౌంట్‌లో ఉన్న రెండు లక్షల రూపాయలు రెండు వేరు వేరు నంబర్లకు రూ.లక్ష చొప్పున బదిలీ అయినట్లు మెసేజ్ రావడంతో వెంటనే సంబంధిత బ్యాంకు అధికారులను సంప్రదించారు. వారు సైబర్ సెల్‌కు ఫిర్యాదు చేయాలని సూచించగా స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

బంగారం ఇప్పిస్తానని రూ.లక్షన్నర మోసం

పెదపాడు, ఆగస్టు 22 : బ్యాంకులో తనఖా పెట్టి వదిలేసిన బంగారాన్ని తక్కువ మొత్తానికి ఇప్పిస్తానని చెప్పి పలు దఫాలుగా రూ.1.50 లక్షలు నగదు తీసుకుని మోసం చేసినట్లుగా కృష్ణా జిల్లా బాపులపాడుకు చెందిన పులపాక వరలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లుగా ఎస్సై కె.శుభశేఖర్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం పెదపాడు మండలం వసంతవాడ గ్రామంలో వున్న ఆంధ్రాబ్యాంకు (ఇప్పుడు యూనియన్ బ్యాంక్)లో 2018లో అసిస్టెంట్ మేనేజరుగా విధులు నిర్వహించిన దావులూరి ప్రభావతి బ్యాంకులో కుదవ పెట్టిన బంగారాన్ని తక్కువ మొత్తానికి ఇప్పిస్తానని చెప్పి నగదు తీసుకుని మోసం చేసినట్లుగా ఫిర్యాదులో పేర్కొంది. వరలక్ష్మి ఫిర్యాదు మేరకు పెదపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతానికి పాడి గేదె మృతి

చింతలపూడి, ఆగస్టు 22:నగరపంచాయతీలో బోయగూడెం వద్ద కరెంటు సర్వీస్‌వైరు తగిలి విద్యుతాఘాతానికి పాడిగేదె మృతిచెందింది. బీసీ కాలనీకి చెందిన జుంజు ముత్తమ్మకు చెందిన ఈ పాడిగేదె గడ్డి మేస్తుండగా నేలపై పడివున్న సర్వీస్‌వైర్లు తగలడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. ఈ సర్వీస్ వైరు కొన్నేళ్లుగా నేలపైనే ఉంటోందని, స్థానిక విద్యుత్‌శాఖ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా వాటికి స్తంభాలు ఏర్పాటు చేసి పైన కడితే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదని గతంలో కొన్ని మేకలు కూడా ఈ విధంగానే తగిలిచనిపోయాయని చెబుతున్నారు.

అనుమానాస్పద మృతి

లింగపాలెం, ఆగస్టు 22: మండలంలోని మఠంగూడెం గ్రామంలో గొల్లపల్లి నాగరాజు అలియాస్ బాలస్వామి అనే వ్యక్తి కుటుంబ గొడవలు కారణంగా ఉరి వేసుకుని మరణించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగరాజు ఇంటిలో ఉరివేసుకుని మృతి చెందినట్లు మృతుని భార్య సౌందర్య కుటుంబ సభ్యులకు తెలిపినట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యులు గమనించే సరికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తల్లి సువార్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెన్నారావు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అక్రమ రేషన్ బియ్యం సీజ్



దెందులూరు, ఆగస్టు 22 : అక్రమ రేషన్ బియ్యంను తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసి ఇద్దరు వ్యక్తులపై అధికారులు కేసు నమోదు చేశారు. గుండుగొలను శివారు శింగవరం పరిధిలో డీసీఎం వాహనంలో రేషన్ బియ్యంను తక్కువ ధరకు కొనుగోలు చేసి కాకినాడకు తరలిస్తుండగా విజిలెన్స్, సివిల్ సప్లయి అధికారులు తనిఖీ నిర్వహించి మూడున్నర టన్నుల రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు.

అనుమానంతో భార్య మెడ కోసేశాడు

ఏలూరు క్రైం, ఆగస్టు 22 : భార్యపై అనుమానంతో ఒక వ్యక్తి బ్లేడుతో మెడకోసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. దెందులూరు మండలం వేగవరం పంచాయతీలోని చల్లపల్లి గ్రామానికి చెందిన యడ్లపల్లి రవికుమార్ ఏలూరు బీడీ కాలనీ సమీపంలోని లునానినగర్‌కు చెందిన హేమలత (32)ను ప్రేమించి పదేళ్ల క్రితం కులాంతర వివాహం చేసుకున్నాడు. ఆమెపై తరచూ అనుమాన పడుతూ శారీరకంగా, మానసికంగా వేధించడంతో ఆమె తన పుట్టింటికి వచ్చి ఉంటుంది. ఆమె వేరే వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగిస్తుందనే అనుమానం పడ్డ రవికుమార్ ఈనెల 21వ తేదీ అర్ధరాత్రి ఆమె ఇంటికి వచ్చి ఆమెతో గొడవ పెట్టుకుని బ్లేడుతో మెడకోసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇరుగు పొరుగు వారు ఆమెను ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. ఈ ఘటనపై ఏలూరు రూరల్ ఎస్ఐ కె.రాజారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రవికుమార్‌పై హత్యాయత్నం కేసును నమోదు చేశారు.

చేతబడి నెపంతో పళ్లు పీకేశారు

ద్వారకా తిరుమల ఆగస్టు 22 : చేతబడి నెపంతో వృద్ధురాలి దంతాలు పీకిన ఘటన మత్తేవారిగూడెంలో గురువారం జరిగింది. భీమడోలు సీఐ బీవీ రవికుమార్ తెలిపిన వివరాలివి.. గ్రామానికి చెందిన మద్ది రావమ్మ బంధువులు తమ చంటి పిల్లలు ఇటీవల అనారోగ్యం పాలవ్వడంతో రావమ్మ చేతబడి చేసిందని భావించి ఆమెను ఇంటికి పిలిచి కటింగ్ ప్లేయర్‌తో నోటిలో దంతాలను బలవంతంగా పీకేశారు. సమాచారం అందడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు బాధిత వృద్ధురాలిని భీమడోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండుకి తరలించనున్నట్లు సీఐ తెలిపారు

కుక్కల దాడిలో మానుపిల్లి మృతి



ద్వారకాతిరుమల, ఆగస్టు 22: నాగులపల్లి పంచాయతీ పరిధిలోని ద్వారకానగర్‌లో స్థానికులు గురువారం నాడు గుర్తు తెలియని జంతువును గుర్తించారు. స్థానికుల కథనం ప్రకారం తొలుత దీనిని పునుగుపిల్లి అనుకున్నారు. అయితే పునుగుపిల్లి కాదని ఇది మానుపిల్లి అని నిర్ధారించారు. ఈ నెల 20వ తేదీ రాత్రి వింత ఆకారంలో ఉన్న ఈ జంతువును స్థానికులు గుర్తించారు. కాగా ఆ జంతువుపై కుక్కలు దాడి చేసి దూరంగా తీసుకుపోయాయి. వి.ఆర్.వో. ద్వారా ఫారెస్టు అధికారులకు సమాచారం ఇచ్చారు. జంతువు మృతదేహాన్ని పరిశీలించి అది మానుపిల్లిగా నిర్ధారించారు. అనంతరం జంతువు మృతదేహాన్ని ఖననం చేశారు.



శాంతి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ నాగరాణి

క్విట్ ఇండియా స్మృతివనం భావితరాలకు స్ఫూర్తి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం టౌన్, ఆగస్టు 22 : క్విట్ ఇండియా అమరవీరుల స్మృతి వనం స్థూపం భావితరాలకు స్ఫూర్తినిస్తుందని కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. క్విట్ ఇండియా స్థూపం నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న స్మృతివనం, వసుధ ఫౌండేషన్ సహకారంతో ఫెన్సింగ్, గార్డెనింగ్ అభివృద్ధి, నిర్మాణ పనులకు గురువారం ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛంద సంస్థల సేవలు అద్వితీయమన్నారు. మానవత సేవా సంస్థ 20వ వార్షికోత్సవం సందర్భంగా క్విట్ ఇండియా స్థూపం నుంచి ప్రకాశం చౌక్ వరకు చేపట్టిన శాంతి ర్యాలీని ఆమె ప్రారంభించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు పెన్మెత్స మోహన్‌వర్మ, కార్యదర్శి వేమూరి రాంబాబు, బుద్ధరాజు వెంకటపతిరాజు, కోశాధికారి కారుమూరి ప్రసాద్ డీఎన్నార్ బీవీ రాజు ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, సిగ్ని స్కూల్ విద్యార్థులు, మానవత సంస్థ సభ్యులు శాంతి ర్యాలీలో పాల్గొన్నారు. కమిటీ సభ్యులు చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు, బి.సుబ్బారావు, అరసవల్లి సుబ్రహ్మణ్యం, ఇందుకూరి ప్రసాద రాజు తదితరులు ఉన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చర్యలు తప్పవు

లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తప్పవని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసే ల్యాబ్‌లు, ఆసుపత్రులపై నిఘా పెట్టాలని కలెక్టరు నాగరాణి ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ వశిష్ఠ కాన్ఫరెన్స్ హాల్లో పీసీ అండ్ పీఎన్‌డీటీ చట్టం అమలుపై జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మితో కలిసి ఆమె సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరో గ్యశాఖ అధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు, అడిషినల్ డీఎంహెచ్‌వో డాక్టర్ బి.భానునాయక్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన మైనారిటీ నాయకులు

ఆకివీడు రూరల్, ఆగస్టు 22 :జిల్లా కలెక్టర్ నాగరాణిని గురువారం కలెక్టరేట్‌లో జిల్లాలోని ముస్లిం మైనారిటీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆమె వారి సమస్యలు, అవసరాలు అడిగి తెలుసుకున్నారు. షాదీఖానాలు, ఈద్గాల నిర్మాణం, శ్మశాన వాటికలకు, కబేళాల నిర్వహణకు స్థలాలు, పండుగ సమయాలలో మసీదులకు రంగులకు నిధులు, నూతనంగా నిర్మించిన మసీదులలోని ఇమామ్‌లకు జీతాలు వంటి సమస్యలు ఆమె దృష్టికి తీసుకెళ్ళినట్టు టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి జాకీర్ తెలిపారు. టీడీపీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు జానీ, కార్యదర్శి షాబూ ఉన్నారు.

రూ.10 లక్షలతో జడ్పీ పాఠశాల గ్రౌండ్ అభివృద్ధి



పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

తాడేపల్లిగూడెం అర్బన్, ఆగస్టు 22:ప్రభుత్వ నిధులు, దాతల సహకారంతో పట్టణంలోని జడ్పీ పాఠశాల ప్రాంగణా న్ని అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పాఠశాల ప్రాంగణాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ప్రభుత్వ నిధులు రూ.ఆరు లక్షలు, దాతలు నుంచి రూ.నాలుగు లక్షలు సేకరించి మొత్తం రూ.10 లక్షలతో అభివృద్ధి చేస్తామన్నారు. తన వంతు సాయంగా రూ.50 వేలు విరాళం అందజేశారు. ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, ఎన్‌వీవీ సత్యనారాయణ, పి.వెంకటేశ్వరరావు, పి.వెంకటరామయ్య బి.ముఖేష్, ఎంఈవో హనుమ, హెచ్ఎం, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘ మండల అధ్యక్షుడిగా 'కంచర్ల'

భీమవరం అర్బన్, ఆగస్టు 22: భీమవరం మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా కంచర్ల వెంకట రమణారావును ఎన్నుకున్నారు. భీమవరం వర్తక సంఘ భవనంలో గురువారం 2024-26 సంవత్సరాలకు నూతన కార్యవర్గాన్ని సమావేశంలో ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా అనంతపల్లి చలపతిరావు, కోశాధికారిగా చక్కా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. సంఘ సభ్యులు సమాజంలో వెనుకబడిన వర్గాల వారికి సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు సాగాలని వబిలిశెట్టి వెంకటేశ్వరరావు, ఓలేటి లక్ష్మణరావు, మానేపల్లి నాగన్నబాబు సూచించారు. శ్రీనివాసగుప్తా, బంగారు రాము, గూడురు బాల మురళీ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఆక్వా రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

భీమవరం రూరల్, ఆగస్టు 22 : ఆక్వా రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని కేవీకే శాస్త్రవేత్త ఎ. శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలం మార్కెట్ యార్డులో మత్స్యశాఖ, ఎంపెడా వారి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఎంపెడా ఎన్‌రోల్‌మెంట్‌పై ఆక్వా రైతులు, డీలర్స్‌కు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపెడా అధికారి రాజారామ్మోహన్, కె.వివేక్ మాట్లాడుతూ ఏపీఎస్ఏడీఏ అనుమతులు తప్పనసరిగా ఆక్వా రైతులు, ఆక్వా డీలర్లు పొందాలన్నారు. మత్స్యశాఖ అభివృద్ధి అధికారి పి.లావణ్య, ఫార్మర్ వెల్ఫేర్ ఫెడరేషన్ సెక్రటరీ జి.సుబ్బరాజు, ఆక్వా ఫార్మర్ రామచంద్రరాజు, ఆక్వా రైతులు, డీలర్లు, గ్రామ మత్స్యశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వైద్యురాలిపై హత్యాచారం దోషులను శిక్షించాలి



తాడేపల్లిగూడెంలో కొవ్వొత్తుల ర్యాలీ



వెంపలో ర్యాలీ

భీమవరం రూరల్, ఆగస్టు 22 : కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని, మహిళా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఇంజేటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. వెంప గ్రామ బస్టాండ్ సెంటర్‌లో గురువారం సీఐటీయూ సంఘం ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, ఆశా, పంచాయతీ కార్మికులు, హెల్త్ క్లినిక్ ఉద్యోగస్తులు జూనియర్ డాక్టర్‌పై హత్యాచారాన్ని ఖండిస్తూ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఆయుర్వేద డాక్టర్ రామచంద్రరావు, అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు విజయలక్ష్మి, విలేజ్ హెల్త్ క్లినిక్ ఉద్యోగస్తులు ఆశాజ్యోతి, లిఖిత తదితరులు పాల్గొన్నారు.

• తాడేపల్లిగూడెం రూరల్ : కోల్‌కతాలోని జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం, హత్య ఘటనకు నిరసనగా తాడేపల్లిగూడెం బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని జ్యోతి ఎడ్యుకేషనల్ నర్సింగ్ కళాశాల విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు డి.శ్రీనివాస్, కె.బాలాజీ, సీహెచ్.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.







నరసాపురంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బొమ్మిడి, కొత్తపల్లి.. భీమవరంలో ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే అంజిబాబు.. వల్లూరులో మహిళలకు చీరలు అందజేత

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

నరసాపురం/మొగల్తూరు, ఆగస్టు 22: నరసాపురం పట్టణ, మండలంలో సినీ నటుడు చిరంజీవి జన్మదిన వేడుకలను మెగా అభిమానులు గురువారం ఘనంగా నిర్వహించారు. నరసాపురం పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే నాయకర్, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు విచ్చేసి కేక్ కట్ చేశారు. మొగల్తూరు మండలం మొగల్తూరు, దత్తత గ్రామం పేరుపాలెం సౌత్ గ్రామాల్లో చిరు జన్మదిన వేడుకలు నిర్వహించారు. చిరంజీవి శాఖ గ్రంథాలయం వద్ద ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు చిరంజీవి జన్మదిన కేక్‌లు కట్ చేశారు.

• భీమవరంటౌన్ : భీమవరం పట్టణ చిరంజీవి ఫ్యాన్స్ ఆధ్వర్యంలో అంకాల ఆర్ట్స్ అకాడమీలో చిరంజీవి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. కృష్ణ అభిమాని బంగారు సుబ్బారావుకి చిరంజీవి అభిమానుల సహకారంతో రూ.20 వేలు ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా అందించారు. రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షుడు ఉండపల్లి రమేష్ నాయుడు, చల్లా రాము, కోళ్ల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

• తాడేపల్లిగూడెం రూరల్/పెంటపాడు : పట్టణంలోని కడకట్ల లాడ్స్ ఆఫ్ లైఫ్ చిల్డ్రన్ హోమ్ వద్ద చిరంజీవి యువత ఆధ్వర్యంలో జనసేన యువ నాయకులు బొలిశెట్టి రాజేష్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి చిన్నారులకు అన్నదానం చేశారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని కాపు యువత జిల్లా అధ్యక్షుడు మారిశెట్టి అజయ్‌బాబు ఆధ్వర్యంలో పిల్లలకు వైద్య పరీక్షలు చేశారు. యాగర్లపల్లి ప్రేమాలయంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. పెంటపాడు మండలం పడమరవిప్పర్రలో జనసేన రాష్ట్ర నాయకుడు గంటా సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అంగన్వాడీలు, ఆశాలు, పంచాయతీ కార్మికులకు నూతన దుస్తులు అందజేశారు. పసుపులేటి అమ్మిరాజు, పసల మహేష్, చినమిల్లి బాబీ, బోణం సత్యనారాయణ, శంకుహరి, సుబ్బారావు పాల్గొన్నారు.

• తణుకు : బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లాడ నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కొండాలమ్మ రోడ్డు, ఆర్టీవో కార్యాలయం రోడ్డు, డంపింగ్ యార్డులో ఉన్న పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. కొక్కిరిమెట్టి సత్తిబాబు, గండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

• ఆచంట : మహోన్నత వ్యక్తి చిరంజీవి అని మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, పితాని తనయుడు వెంకట్ అన్నారు. గురువారం వల్లూరులో చిరంజీవి జన్మదిన వేడుకలు వేడుకగా జరిగాయి. ఆచంటకు చెందిన జనసేన నాయకుడు మండేల శ్రీనివాస్ సహకారంతో 150 మంది మహిళలు, వికలాంగులు, వృద్ధులకు చీరలను కొత్తపల్లి తదితరులు అందజేశారు.

• ఆకివీడు : ఉండి జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి జుత్తుగ నాగరాజు, ఆకివీడు విజయ థియేటర్ మేనేజింగ్ పార్టనర్ ఎం.శ్రీహరిరాజు ఆధ్వర్యంలో, చిరంజీవి యువత జిల్లా ఉపాధ్యక్షుడు చిరంజీవి సత్యనారాయణ, బాబీ, కన్నబాబు నేతృత్వంలో వెంకటలక్ష్మి థియేటర్ ప్రాంగణంలో కేక్ కట్ చేసి పేదలు, మహిళలకు దుప్పట్లు, చీరలు అందజేశారు. జనసేన పట్టణ-మండల అధ్యక్షుడు పిల్లా బాబులు, అల్లాడి శివ, తోట వాసు, గవర లక్ష్మి, నంద్యాల శివ, గంధం ఉమా, సన్నిధి వెంకన్నబాబు తదితరులు ఉన్నారు.

• పాలకొల్లు అర్బన్/పాలకొల్లు రూరల్ : పాలకొల్లు పట్టణంలో చిరంజీవి అభిమానుల ఆధ్వర్యంలో ఆపద్బంధు బ్లడ్ బ్యాంక్‌లో 20 మంది అభిమానులు రక్తదానం చేశారు. చిరంజీవి యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి తులా రామలింగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఇటీవల ఎస్ఐగా ఎంపికై శిక్షణ పొందుతున్న కొప్పిశెట్టి జ్యోతి చేత కేక్ కట్ చేయించి సత్కరించారు. 62వ సారి రక్తదానం చేసిన చిరంజీవి అభిమాని వీరా భాస్కరరావును సత్కరించారు. శిడగం సూరి, ఆచంట చరణ్ దీపు, బిట్రా లక్ష్మీనారాయణ, ఆదిమూలం అను, చేబ్రోలు కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పెద మామిడిపల్లిలో చేబ్రోలు కృష్ణమోహన్ ఆధ్వర్యంలో వృద్ధురాలు దొమ్మేటి సత్యవతికి సంఘ నాయకులు రూ.1116 నగదు, 25 కిలోల బియ్యం, నూతన వస్త్రాలను అందజేశారు. సంఘ నాయకులు తులా రామలింగేశ్వరరావు, బిట్రా లక్ష్మీనారాయణలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

మృతులకు రూ.కోటి పరిహారం ఇవ్వాలి



తణుకులో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన

తణుకు, ఆగస్టు 22 : విశాఖపట్టణం అచ్యుతాపురం ఫార్మ సెజ్‌లో రియాక్టర్ పేలి చనిపోయిన, నెల్లూరు ఎఫ్ఎఫ్ఎఫ్ పరిశ్రమలో చనిపోయిన ప్రతి కార్మికునికి రూ.కోటి పరిహారం ఇవ్వాలని, యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ ప్రతాప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నరేంద్ర సెంటర్‌లో ప్రమాదలపై సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. నాయకులు దక్షిణమూర్తి, జి.గోపి, వి.వెంకటేశ్వరరావు, జి.రంగారావు, బాబ్జి పాల్గొన్నారు.

• తాడేపల్లిగూడెం రూరల్ : అచ్యుతాపురంలో జరిగిన ప్రమాదానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ఎం.దానవర ప్రసాద్ డిమాండ్ చేశారు. తాడేపల్లిగూడెం శేషమహల్ సెంటర్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో నిరసన తెలిపారు. మృతుల కుటుంబాలతో పాటు, క్షతగాత్రులకు అండగా ఉండాలని, బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

మాజీ సర్పంచ్ అయ్యన్న మృతి

గణపవరం, ఆగస్టు 22: అర్ధవరం గ్రామ మాజీ సర్పంచ్ చిన్నం అయ్యన్న (72) మృతి తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరామ్, ఉంగుటూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు అద్దేపల్లి వాసురాజు అన్నారు. సర్పంచ్‌గా గ్రామాభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డారన్నారు. సీపీఎం నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గంగరాజుకు ఘన నివాళి

నరసాపురం టౌన్, ఆగస్టు 22: స్వాతంత్ర్య సమరయోధుడు ఆశపు గంగరాజు తుదిశ్వాస వరకు నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి పని చేసిన గొప్ప వ్యక్తి అని పలువురు కీర్తించారు. గురువారం పట్టణంలోని కృష్ణబాబు కాలనీలో 12వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిరంతరం కార్మిక సమస్యలపై పోరాడేవారన్నారు. నెక్కంటి సుబ్బారావు, ఆరేటి మృత్యుంజయ, జగదాంబ, పూర్ణచంద్రరావు, నరసయ్య, చంటి పాల్గొన్నారు.

రక్తదానంపై యువకుల్లో అవగాహన అవసరం

భీమవరం టౌన్, ఆగస్టు 22 :రక్తదానంపై యువకుల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని భీమవరం మోటార్ సైకిళ్ల మెకానిక్స్ యూనియన్ అధ్యక్షుడు బందెల హనుమంతురావు, కార్యదర్శి ముమ్మన విజయ్ కుమార్ అన్నారు. ఏఎస్ఎన్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో యూనియన్ సభ్యులు రక్తదానం చేశారు. ఏఎస్ఎన్ బ్లడ్ బ్యాంక్‌కు చెందిన అల్లూరి సూర్యనారాయణరాజు మాట్లాడుతూ రక్తదానంపై యువతకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం యూనియన్ సభ్యులు హనుమంతరావు, విజయ్‌కుమార్, జి.రామారావు తదితరులు రక్తదానం చేశారు. రక్తదానం చేసినవారికి ప్రశంసాపత్రాలను అందించారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

గణపవరం, ఆగస్టు 22: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్.దుర్గాభవాని హెచ్చరించారు. గురువారం కాశీపాడులో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వీఆర్వోలు, పంచాయతీరాజ్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు బాల్యవివాహాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో ఆండ్రూ రమ్యశ్రీ, మహిళా పోలీస్ ఫణిప్రియ, హెచ్ఎం ప్రసాద్ పాల్గొన్నారు.

మామిడి రైతులకు అవగాహన సదస్సు

మొగల్తూరు, ఆగస్టు 22 : మామిడి చెట్లకు కొమ్మలు కత్తిరింపు చేసిన అనంతరం జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యానవన శాఖ అధికారి కె.ప్రియదర్శిని సూచించారు. రామన్నపాలెం రైతు భరోసా కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన మామిడి రైతుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 20 నుంచి 30 ఏళ్ల వయస్సు ఉన్న మామిడి చెట్లకు కొమ్మలు కోసిన తరువాత ఒక్కొక్క చెట్టుకు 200 గ్రాముల యూరియా, 200 గ్రాముల సింగిల్ సూపర్ ఫాస్పేట్ 200 గ్రాములు మ్యూరేట్ ఆఫ్ ఫాస్పేట్‌ను చెట్టు మొదల్లో వేయాలన్నారు. మామిడి రైతులు పాల్గొన్నారు.

నేడు గ్రామ సభలు

మొగల్తూరు/ఆచంట, ఆగస్టు 22 :మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టే అభివృద్ధి పనుల కోసం మొగల్తూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వద్ద శుక్రవారం గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో వి.బాబ్జీరాజు తెలిపారు. మొగల్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 11 గంటలకు నిర్వహించే గ్రామ సభకు కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ విచ్చేస్తారన్నారు. ఆచంట మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం ఆయా పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ సభలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో పి.నరసింహప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాలకు నియమించిన అధికారులు హాజరై సభలు విజయవంతం చేయాలని కోరారు.

మొక్కలు నాటుదాం, పర్యావరణాన్ని కాపాడుదాం

నరసాపురం రూరల్, ఆగస్టు 22: మొక్కలు నాటుదాం, పర్యావరణాన్ని కాపాడుదామని, కాలుష్య నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే నాయకర్ అన్నారు. గురువారం తల్లిపేరుతో ఒక మొక్క కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయంలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ఖాళీ స్థలాల్లో విరివిరిగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత చేపట్టాలన్నారు. ఎంపీడీవో వీరభద్రరావు, వై.శ్రీనివాస్, కోటిపల్లి వెంకటేశ్వరావు, వలవల నాని, సిబ్బంది శ్రీరాం, సురేష్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచాలి

మొగల్తూరు, ఆగస్టు 22 : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కైలా సుబ్బారావు, మొగల్తూరు సర్పంచ్ పడవల మేరీ సూచించారు. గురువారం మొగల్తూరు పంచాయతీ పరిధి పాలగుంటచెరువు వద్ద ఎన్ఆర్ఈజీఎస్ కార్యక్రమంలో భాగంగా కొబ్బరి మొక్కలు నాటి మాట్లాడారు. ప్రతీ వ్యక్తి తన ఇంటి పెరటిలోనూ ఒక మొక్కను పెంచడం, మొక్కల పెంపకానికి నిత్యం కొంత సమయాన్ని కేటాయించాలన్నారు. వార్డు సభ్యురాలు ఎల్లమిల్లి మంగ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆకివీడు ఎస్ఐగా నాగరాజు బాధ్యతల స్వీకరణ

ఆకివీడు, ఆగస్టు 22: ఆకివీడు ఎస్ఐగా హనుమంతు నాగరాజు గురువారం బాధ్యతలు చేపట్టారు. గన్నవరం ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ నుంచి ఆకివీడుకు బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ఎస్ఐ బత్తిన నాగబాబు వీరవాసరం బదిలీ అయ్యారు. ఎస్ఐకు పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

కాంప్లెక్స్ ఎరువులను మాత్రమే వాడాలి : ఏవో

ఆకివీడు రూరల్, ఆగస్టు 22 : రైతులు సార్వా సాగులో కాంప్లెక్స్ ఎరువులను మాత్రమే వాడాలని ఏవో ప్రియాంక సూచించారు. చెరుకుమిల్లి గ్రామంలో నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. డీఏపీ ఎరువులు కంటే కాంప్లెక్సు ఎరువుల ఖర్చు తక్కువగా ఉంటుందని, పైరుకు సమతుల్య ఎరువుల వినియోగం జరుగుతుందన్నారు. స్వర్ణ, ఎంటీయూ 1318 రకాలకు 60-40-40 రకం ఒక కేజీ హెక్టారుకు, ఇతర రకాలకు 90-60-60 రకం ఎరువు ఒక కేజీ హెక్టారుకు వినియోగించాలన్నారు. వీఏఏ రాంప్రసాద్, రైతులు రాంబాబు, వెంకట్, కేశవరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల ప్రాంతాలు

నరసాపురం/ఉండి/భీమవరం రూరల్/కాళ్ల/తణుకు, ఆగస్టు 22: జిల్లాలోని పలు గ్రామాల్లో విద్యుత్ మరమ్మతుల నిమిత్తం శుక్రవారం కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్టు అధికారులు తెలిపారు. నరసాపురం మండలంలోని మంగళగుంటపాలెం, లిఖితపూడి, సరిపల్లి, కొప్పర్రు గ్రామాల్లో శుక్రవారం ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ట్రాన్స్‌కో ఈఈ సురేష్‌కుమార్ తెలిపారు. ఉండి మండలంలో ఉండి, చిలుకూరు, వెలివర్రు, మహదేవపట్నం, ఎన్ఆర్‌పీ అగ్రహారం, చెరుకువాడ, కలిసిపూడి, పెదపుల్లేరు, యండగండి, ఉణుదుర్రు గ్రామాల్లో ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కరెంట్ సరఫరా నిలిపివేస్తామని భీమవరం ఈఈ పీర్ అహ్మద్ ఖాన్ తెలిపారు. భీమవరం మండలంలో చినగరువు, దిరుసుమర్రు, పల్లిపాలెం, తూర్పుపాలెం, శివాలయం సెంటర్ ఏరియాల్లో ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా ఉండదని ఈఈ పీర్ అహ్మద్ ఖాన్ తెలిపారు. కాళ్ల మండలం దొడ్డనపూడిలో ఉదయం ఎనిమిది గంటల నుంచి ఒంటి గంట వరకు, సజ్జాపురం, హౌసింగ్ బోర్డు కాలనీ, రూరల్ పరిధిలోని వేల్పూరు, రైల్వేస్టేషన్ రోడ్డు, విష్ణుప్రియ నగర్, వీరభద్రపురం, ఇరగవరం మండలంలోని ఈస్టు విప్పర్రు, సూరంపూడి, కె.ఇల్లిందలపర్రు, కె.కె.వల్లి, అత్తిలి మండలంలోని అత్తిలి. పాలి, ఊరదాళ్లపాలెం, పాలూరు గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు డీఈఈ సీహెచ్.రామకృష్ణ తెలిపారు.

పెన్నాడ గ్రామ సమస్యలు పరిష్కరించండి



కేంద్రమంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న పెన్నాడ నాయకులు

పాలకోడేరు, ఆగస్టు 22: గ్రామంలో సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మను పెన్నాడ గ్రామస్థులు కోరారు. గురువారం ఈ మేరకు భీమవరం క్యాంపు ఆఫీసులో గ్రామస్థులు వినతిపత్రం అందించారు. టీడీపీ నాయకుడు చేబోలు రామకృష్ణ, బీజేపీ నాయకుడు రమేష్, ఐకే.రాజు, జనసేన పార్టీ నాయకులు చింతపల్లి సుబ్బారావు, కునుకు రామకృష్ణ మంత్రితో మాట్లాడుతూ గ్రామంలోని కునుకువీధిలో గత ప్రభుత్వ హయాంలో రహదారికి శంకుస్థాపన జరిగిందని నిధులు మంజూరు కాకపోవడం వల్ల రహదారి నిలిచిపోయిందన్నారు. గ్రామ ఆధునికీకరణలో భాగంగా రైల్వే స్టేషన్ నిర్మించారని, రైళ్లు ఆపడం లేదని తెలిపారు. మంత్రి మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చింతపాటి సుబ్బారావు, ఏడుకొండలు, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలి

పెనుగొండ/పాలకోడేరు, ఆగస్టు 22 : తక్కువ పెట్టుబడితో మేలైన అధిక దిగుబడులను రైతులు సాధించాలని పెనుగొండ ఏవో పి.స్పందన సూచించారు. గురువారం పెనుగొండ మండలం చినమల్లంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. మార్టేరు ప్రాంతీయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డాక్టర్ రమేష్‌బాబు మాట్లాడుతూ రైతుల సిఫారసు మేరకు రసాయన ఎరువులు వినియోగించాలని, సేంద్రియ, జీవన ఎరువులను వాడడం అలవాటు చేసుకోవాలన్నారు. అనంతరం డాక్టర్ ఆనంద్‌కుమార్, డాక్టర్ జె.దయాల్ ప్రసాద్‌బాబు మాట్లాడారు. డాక్టర్ ఎంవీ కృష్ణాజీ, ఏపీసీఎంఎఫ్ సిబ్బంది, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. పాలకోడేరు మండలం వేంద్ర గ్రామంలో వ్యవసాయ సహాయ సంచాలకులు సీహెచ్.శ్రీనివాస్, పాలకోడేరు మండల వ్యవసాయాధికారి వి.నారాయణరావు ఆధ్వర్యంలో పొలం బడి నిర్వహించారు. కాండం తొలిచే పురుగు, ఆకుముడత పురుగులపై అవగాహన కల్పించారు.

పారిశ్రామికవేత్తలకు శిక్షణ తరగతులు

పాలకోడేరు, ఆగస్టు 22:పాలకోడేరు మండల సమాఖ్య భవనంలో జిల్లాలోని పారిశ్రామికవేత్తలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ఐఎల్‌వో సంయుక్త ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా పరిశ్రమల అధికారులు మంగపతిరావు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నాగేంద్రప్రసాద్, ట్రైనర్ పి.హేమాద్రి మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసం శనివారం వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. వ్యాపారంలో రాణించాలనుకునే వారు వినియోగించుకోవాలన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఆకివీడు, ఆగస్టు 22: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోకపోతే వ్యాధుల బారిన పడతారని యూపీహెచ్‌సీ సూపరింటెండెంట్ వైద్యుడు వెంకటపతి రాజు అన్నారు. గురువారం స్థానిక జవహర్‌పేటలో మెడికల్ క్యాంపు నిర్వహించి వ్యాధిగ్రస్తులకు వైద్యం అందించి ఉచితంగా మందులు అందజేసి మాట్లాడారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, శానిటేషన్, కాళుల, చేతులు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జ్వరాల బారిన పడకుండా ఉండాలంటే జాగ్రత్తలు పాటించాలన్నారు. వైద్య బృందం, టీడీపీ శ్రేణులు తదితరులు ఉన్నారు.

బాలికల హాస్టల్‌లో అధికారుల ఆకస్మిక తనిఖీ

ఆచంట, ఆగస్టు 22 :వల్లూరులో వున్న బాలికల వసతి గృహాన్ని గురువారం ఎంపీడీవో పి.నరసింహప్రసాద్, ఇన్‌చార్జి తహసీల్దార్ డి.సుగుణ సంధ్య ఆకస్మికంగా తనిఖీలు చేశారు. హాస్టల్ వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. టాయ్‌లెట్స్ వద్ద నిరంతరం పరిశుభ్రత పాటించాలని విద్యార్థినులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

గ్రామ పంచాయతీల ఇన్‌చార్జి కార్యదర్శులు వీరే..

పెనుమంట్ర, ఆగస్టు 22 : మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు గాను 12 గ్రామ పంచాయతీలకు కార్యదర్శులు ఉండగా ఆరు గ్రామాలకు ఇన్‌చార్జి కార్యదర్శులు సేవలందిస్తున్నారని ఎంపీడీవో పి.పద్మజా తెలిపారు. మార్టేరు కార్యదర్శి కె.సత్యనారాయణ వెలగలేరు, నెగ్గిపూడి పంచాయతీలకు, మల్లిపూడి గ్రామ కార్యదర్శి టి.దుర్గాప్రసాద్ ఎస్ఐపర్రు, పెనుమంట్ర పంచాయతీలకు, ఆలమూరు కార్యదర్శి ఎస్.సుధారాణి నత్తా రామేశ్వరానికి, బట్ల మంగుటూరు కార్యదర్శి జి.సుబ్బలక్ష్మి, సత్యవరం కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారన్నారు.